101)రామక్రియ / కురంజి

ప॥ సందెకాడ బుట్టినట్టి చాయల పంట యెంత । చంద మామ జూడ రమ్మ చందమామ పంట ॥

చ॥ మునుప బాలవెల్లి మొలచి పండిన పంట । నినుపై దేవతలకు నిచ్చలపంట ।
గొనకొని హరికన్ను గొన చూపుల పంట । విను వీధి నెగడిన వెన్నెలల పంట ॥

చ॥ వలరాజు పంపున వలపు విత్తిన పంట । చలువై పున్నమినాటి బౌజర పంట ।
కలిమి కామిని తోడ కారుకమ్మిన పంట । మలయుచు దమలోని మఙ్జి మాని పంట ॥

చ॥ విరహుల గుండెలకు వెక్కసమైన పంట । పరగ చుక్కలరాసి భాగ్యము పంట ।
అరుదై తూరుపు గొండ నారగ బండిన పంట । యిరవై శ్రీవేంకటేశు నింటిలోని పంట ॥